క్లుప్తంగా

చిన్నారుల చదువుకు అండ

పెనుగొండ: తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువుకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు బాసటగా నిలిచారు. అయోధ్యలంక ఎస్సీ కాలనీలో బొంతు వెర్రమ్మ కుమారుడు చిట్టిబాబు, వరలక్ష్మీలు చనిపోవడంతో కనీసం కుటుంబం గడవలేని స్థితిలో మనుమలు ప్రణీయ సతీష్ కుమార్‌తో జీవనం సాగిస్తుంది. స్థానిక నాయకులు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు సమస్యను విన్నవించుకోవడంతో వారికి అండగా నిలిచి వారికి చదువుకు, భోజనానికి అవసరమైన సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి కృష్ణవేణి, ఎంపీటీసీ కంచుస్తంభం శ్రీను, గొల్లపల్లి బాలకృష్ణ, ఎం.సత్యనారాయణ, సరిళ్ల రాజు, తరపట్ల శ్రీరామమూర్తి, డాక్టర్ సత్యనారాయణ, బి.దాసు పాల్గొన్నారు.

నేడు వార్డు సభ్యుల ఎన్నికలు



గోరింటాడలో వార్డు సభ్యుని ఎన్నికకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ ఎస్ మనోహరాచారి

పాలకొల్లు అర్బన్: మండలంలోని గోరింటాడ 6వ వార్డు, చింతపర్రు 6వ వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్లను లెక్కించి అనంతరం విజేతలను ప్రకటిస్తారు. గోరింటాడ 6వ వార్డులో 98 మంది ఓటర్లు ఉన్నారు. చవ్వాకుల మణి ప్రియాంక, పీతల యామిని దుర్గా చంద్రకళ పోటీ పడుతున్నారు. అలాగే చింతపర్రు 6వ వార్డులో 243 మంది ఓటర్లు ఉన్నారు. అంగర రామలక్ష్మి, గూడవల్లి వెంకట రమణ పోటీ పడుతున్నారు. ఎన్నికల ఏర్పాట్లను నరసాపురం డీఎస్పీ ఎస్ మనోహరాచారి, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు పరిశీలించారు. గోరింటాడలో గ్రామ సచివాలయంలోనూ, చింతపర్రులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ఏర్పాట్లు చేశారు.

మార్టేరులో..

పెనుమంట్ర: మార్టేరు గ్రామ పంచాయితీ 14వ వార్డుకు శనివారం జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ నిర్వహణ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి,. ఎంపీడీవో వి పూర్ణబాబ్జి తెలిపారు. మార్టేరు శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

నేడు 'చరిత్ర మరిచిన చిత్తరువు' పుస్తకావిష్కరణ

నరసాపురం రూరల్: దివంగత మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ పడాల శ్యామసుందరరావు జీవిత చరిత్రకు సంబంధించి రచించిన 'చరిత్ర మరిచిన చిత్తరువు' పుస్తకావిష్కరణ సభ శనివారం సాయంత్రం 3 గంటలకు నరసాపురంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైఎన్ కళాశాల సెమినార్ హాలులు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు హాజరవుతార పేర్కొన్నారు. దారి దీపం ఎడిటర్ డీవీవీఎస్ వర్మ పుస్తకావిష్కరణ చేస్తారని, ఏఐజేయూ జాతీయ కార్యదర్శి దూనవపూడి సోమసుందర్ పుస్తక సమీక్ష చేస్తారని పడాల శ్యామసుందర్ కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎంపీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదం



ఆచంట ఏఎంసీలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య

పెనుగొండ: ఆచంట మండల అభివృద్ధిపై ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య విమర్శించారు. శుక్రవారం ఆచంట ఏఎంసీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో లేకుండానే ఇంతటి అభివృద్ధిని చేస్తున్నామని, రాష్ట్రంలో అధికారం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకూ ఏ అభివృద్ధి చేశారు? అని ప్రశ్నించారు. ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందిస్తున్న సేవలు నియోజకవర్గంలో అందరికీ తెలుసునన్నారు. ప్రభుత్వ నిధులే కాకుండా, సొంత నిధులతోనూ ఆదుకుంటున్నారన్నారు. ఏనాడైనా మీరు సొంత ఖర్చులు చేసి ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. లంక గ్రామాల్లో వరదలు వస్తే గతంలో ఆదుకునే నాయకుడే కరువయ్యారన్నారు. రంగనాథరాజు సొంత ఖర్చులతో ప్రజలకు అండగా నిలవడమే కాకుండా, పశువులకు దాణా అందించారన్నారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. భీమలాపురం, వల్లూరుల్లో ఫొటోలకు పోజులు ఇవ్వడం తప్ప వారి వల్ల ఒరిగింది ఏమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు కోట సరోజనీ వెంకటేశ్వరరావు, గణేషుల శేషవేణి, దిరిశాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: నియోజకవర్గంలో తాగునీటి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా వచ్చే నిధుల వినియోగంలో రాష్ట్రంలోనే నరసాపురం నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందని పేర్కొన్నారు. లక్ష్మణేశ్వరంలోని భారీ రక్షిత తాగు నీటి పథకం (సీపీడబ్ల్యూఎస్ స్కీం) ద్వారా తొమ్మిది గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలో నియోజకవర్గంలోని 45 గ్రామ పంచాయతీలలలో సుమారు 67కోట్ల నిధులు మంజూరు చేసుకుని కొత్త పైప్‌లైన్ నిర్మాణంతోపాటు ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ పనులు జరుగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న ఆరు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌ల నిర్వహణ ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకుని మంచినీటి సరఫరాలో ఉన్న లోటుపాట్లను సరిచేసేందుకు ప్రత్యేకంగా సీపీడబ్ల్యూస్ స్కీం కు సంబంధించి మరమ్మతులు, అభివృద్ధి పనులకు సుమారు రూ.17కోట్లు నిధులు ఖర్చుచేస్తున్నామని ప్రసాద రాజు తెలిపారు. భవిష్యత్‌రోజుల్లో స్వచ్ఛమైన మంచినీరు ప్రజలకు పుష్కలంగా అందుతుందన్నారు. ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు అధిక సంఖ్యలో సుమారు రూ.135 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.



వాటర్ ఫిల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

విజ్జేశ్వరం నుంచి నేరుగా

తూర్పుగోదావరి జిల్లా విజ్జేశ్వరం నుంచి నేరుగా గ్రామాలకు తాగునీటిని పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చి శుద్ధి చేసిన మినరల్ వాటర్‌ను ప్రతి ఇంటికి అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.1400 కోట్ల నిధులతో చేపట్టనున్న వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు పనులకు సంబంధించి నరసాపురంలో శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం వాటర్ గ్రిడ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఆ పనులు పూర్తయితే భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు ఒక పూట మినరల్ వాటర్, మరోపూట సీపీడబ్ల్యూఎస్, ఆర్‌డబ్ల్యూఎస్ స్కీంల ద్వారా నీరు సరఫరా చేయవచ్చునన్నారు. జలజీవన్ మిషన్ నిధులను నరసాపురం నియోజకవర్గంలో చురుగ్గా వినియోగించుకుని ప్రథమస్థానంలో ఉన్నామన్నారు. తొలుత గ్రామంలోని శ్మసానవాటికకు వెళ్లే వైజెంక్షన్ రహదారి, చాగంటివారి మెరక రామాలయం వద్ద మొదటి విడత గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను ప్రసాదరాజు ప్రాంభించారు. అలాగే సీపీడబ్ల్యూఎస్ స్కీం వద్ద రూ.2.7 కోట్లతో నిర్మించే రాపిడ్ వాటర్ ఫిల్టర్ యూనిట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుబ్బల రాదాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఎంపీడీఓ ఎస్వీశివప్రసాద్ యాదవ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లోకేష్, కడలి రాంబాబు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, మైలాబత్తుల శ్రీను, చాగంటి సత్యనారాయణ, దొంగ మురళీకృష్ణ, మత్తే సువర్ణరాజు, దేశెట్టి సురేష్, కడలి ఆదినారాయణ, వెన్నా మురళీకృష్ణ, పరసా శ్రీను, ముద్దాల సురేష్, అందే సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యుడు కోలపర్తి రామకృష్ణ, సుగుణరావు పాల్గొన్నారు.

పాడి రైతుల కోసం జగనన్న పాల వెల్లువ



మహిళా పాడి రైతులకు చెక్కులను పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసి తద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి చేసేందుకు జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం నరసాపురం పట్టణంలోని రాయపేట జిల్లా సహకార కేంద్రబ్యాంకు బ్రాంచి వద్ద జగన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా మహిళా పాడి రైతులకు సహకార సంఘాల ద్వారా మొదటి విడతలో 94మందికి మంజూరైన రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఏపీఎం పిప్పళ్ల పద్మ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, మైలాబత్తుల శ్రీను, చాగంటి సత్యనారాయణ, దొంగ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరం



వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోనీని సన్మానిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: మంచిగా పనిచేసే అధికారులకు ప్రజల మన్ననలకు తోడు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా అవసరమని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏపీఎం అవార్డు అందుకున్న యలమంచిలి వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోనీని శుక్రవారం నాయకులతో కలసి ఆమె సన్మానించారు. సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభ సాయి వెంకట నరసింహారావు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, సర్పంచ్‌లు కవురు గోపి, గటిగంటి మహేష్, పాలంకి శ్రీనివాసరావు, పొన్నమండ నాగరాజు, కామిశెట్టి సాయిబాబు ఎంపీటీసీ సభ్యులు డేగల సూర్యప్రభ, కడలి ఏడుకొండలు సొసైటీ అధ్యక్షులు గుబ్బల రామకృష్ణ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: రెవెన్యూశాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఆగస్టు 15న అవార్డును అందుకున్న నరసాపురం తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ముగ్గురిని కార్యాలయ సిబ్బంది, రేషన్ షాపు డీలర్ల అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ షాపు డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అధికారి ఏసు నరసాపురం తహసీల్దార్ ఫాజిల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.నాగదేవి, జూనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ సేవలను కొనియాడారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవార శోభ



పాలకొల్లు యడ్లబజార్ సెంటర్‌లోని శ్రీకనకదుర్గమ్మ



మొగల్తూరు భవానీ కాలనీలో ప్రత్యేకాలంకరణలో కనకదుర్గమ్మ



బుధవారపు వీధిలో లక్ష్మీ అష్టోత్తర నామావళి పారాయణ చేస్తున్న దృశ్యం

అమ్మవార్ల ఆలయాల్లో కుంకుమ పూజలు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చనలు చేశారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావలి శ్రీనివాస్, సభ్యులు రేలంగి నరసింహామూర్తి, దాసరి దివ్యశ్రీ, అరుణ కుమారి, గవర రవి శంకర్, ఎం.కుమారి, టి.శ్రీరాములు, రాంబాబు పాల్గొన్నారు. పంచారామ క్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని లక్ష్మీ పార్వతి అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఈఓ యాళ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక బుధవారపు వీధి రామాలయంలో కొలువై ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామీ సన్నిధిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి లక్ష్మీ అష్టోత్తర నామావళి 108 పర్యాయాలు పారాయణం చేశారు. ఈ పారాయణంలో సుమారు 65 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం సీతామహాలక్ష్మి, అప్పన స్వప్నిక, పెనుగొండ కనక మహాలక్ష్మి, కంచర్ల లక్ష్మి, వేము శాంతి, రేలంగి విజయలక్ష్మి సలాది నాగలక్ష్మి పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో మండలంలోని పలు గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మొగల్తూరులోని భవానీ కాలనీలోని కనకదుర్గమ్మ ఆలయంలోను, పార్వతీ దేవి ఆలయంలోను భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. పేరుపాలెం కనకదుర్గ బీచ్‌లోని అష్టలక్ష్మీ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: శ్రావణమాసం తొలిశుక్రవారం పురస్కరించుకుని మార్టేరు శివరావుపేటలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని ఆలయ మండపాలను మట్టిగాజులతో విశేషంగా అలంకరించారు. భక్తులు విరాళంగా ఇచ్చిన గాజులతో పాటు రూ .30వేలు విలువచేసే కొత్తగాజులను కొనుగోలుచేసి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి అమ్మవారికి అలంకరించారు. శుక్రవారం ఉదయం సహస్రనామ కుంకుమార్చనలతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పెద్ద ఎత్తున మహిళలు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

పెనుగొండ: హోంవర్క్ చేయలేదని మూడో తరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆచంట మండలం వల్లూరులో ఎంపీపీ ఆదర్శ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న షేక్ ఆయూషా హోం వర్క్ చేయకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్ చితకబాదాడు. దీంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై గ్రామ పెద్దలతో కలసి ఉపాధ్యాయుడిని ప్రశ్నించారు. అయితే శుక్రవారం ఉపాధ్యాయుడు విద్యార్థిని టీసీ తీసుకు వెళ్లిపోమనడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు
- ఉత్సాహంగా రెండో విడత 'గడపగడపకు మన ప్రభుత్వం'



రెండో వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం నరసాపురం పట్టణంలోని రెండో వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రసాదరాజు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, డ్రెయినేజీ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, తదితర సమస్యలపై ప్రజలు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి వారికి కూడా లబ్ధి చేకూర్చాలని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో లోటుపాట్లు లేకుండా సరి చేసుకుని మెరుగైన సేవలు ప్రజలకు అందించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలన సులభతరం చేశామని, ప్రజల గడప వద్దకే ప్రభుత్వాన్ని తీసుకు వచ్చామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, రెడ్డప్ప దవేజీ,మల్లాడి బుజ్జి, శేఖర్, చాగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాపిరాజు పుంత రోడ్డు ప్రారంభం



బాపిరాజు పుంత రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

యలమంచిలి: ఏనుగువానిలంక గ్రామంలోబాపిరాజు పుంత రోడ్డును శుక్రవారం ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కలసి ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన ఈ రోడ్డును ప్రారంభించడం ఆనందరంగా ఉందని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, పార్టీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ సర్పంచ్ ఈద ప్రమీల, ఎంపీటీసీ వినుకొండ ధనలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి రామకృష్ణ వైఎస్సార్ సీపీ నాయకులు వినుకొండ రవి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, బళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దళితులకు అండగా ప్రభుత్వం



పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ని సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ దళిత నాయకులు

యలమంచిలి: జగనన్న ప్రభుత్వం ఎల్లప్పుడూ దళితులకు పూర్తి అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. యలమంచిలి సెంటర్లోని తమ్మినీడి ఉమా నరసింహ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి వైఎస్సార్ సీపీ దళిత సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులకు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అందించడానికి కృషి చేయడంతోపాటు స్థానిక సంస్థల పాలనలోను దళితులకు తగు ప్రాధాన్యత ఇస్తానని గోపి హామీనిచ్చారు. ఈ సందర్భంగా దళిత నాయకులంతా గోపీని శాలువా, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఉచ్చుల స్టాలిన్, జవదాల సువర్ణరాజు, మోకా నరసింహారావు, బొంతు వెంకట కర్ణారెడ్డి, విప్పర్తి నవీన్, మేడిది విజయ జ్ఞానమణి, దంగేటి రాజమణి, నల్లి సంధ్యారాణి, మానుకొండ సోమరాజు, లంక చిరంజీవి, మంద హరికుమార్, కొక్కిరిగడ్డ రాజేంద్ర, పోలుకొండ ఏలియా భక్తసింగ్, ఉల్లంపర్తి జాన్, చుట్టుగుల్ల అప్పారావు, పోలుకొండ వెంకట్, సిర్రా నాగరాజు, బుంగా జయరాజు, పాలపర్తి ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

2024లో వైఎస్సార్ సీపీదే విజయం



సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం నూటికి నూరు శాతం ఖాయమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో ఆచంట నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమావేశంలో పాల్గొన్నారు. జగనన్న పాలనలో మహిళా సాధికారతకు సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. ప్రతీ వర్గంలోనూ మహిళలు సీఎం జగన్‌కు అండగా నిలుస్తున్నారన్నారు. 50 శాతం పోస్టులను అక్క చెల్లెమ్మలకు చట్టం చేసిన అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అంతే గాకుండా ప్రతీ సంక్షేమ పథక లబ్ధి అక్క చెల్లెమ్మల ఖాతాల్లోనే జమ చేశారన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. అభివృద్ధిలోనూ సీఎం జగన్ తనదైన ముద్ర వేసుకొన్నారన్నారు. ప్రతీ గ్రామంలోనూ సచివాలయాల పరిధిలోనూ సచివాలయ భవనాలతో పాటు, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లు నిర్మించారన్నారు. అంతేకాకుండా దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేశారన్నారు.

ఆచంట నుంచి గెలుస్తా, మంత్రి పదవి చేపడతా

ఆచంట నుంచి మరోసారి భారీ విజయం సాధించబోతున్నామని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అన్నారు. అనంతరం సీఎం జగన్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టబోతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు, సొంత ఖర్చులతోనూ ప్రజలను ఆదుకున్నామన్నారు. కార్యకర్తలుకు ఎపుడూ అండగానే ఉన్నామన్నారు. వరదల సమయంలో ఎన్నడూ ఎవరూ ఆదుకోని విధంగా ఆదుకొన్నామన్నారు. కరోనాలో ప్రజలకు అండగా నిలిచామన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దన్నారు. రాబోయేది సీఎం జగన్ ప్రభుత్వమేనని, దీనికి ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. సచివాయల కన్వీనర్లు అందరికీ భీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు వెలగల వెంకట రమణ, చిల్లే లావణ్య, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ, ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), కర్రి వెంకట నారాయణ రెడ్డి(వాసు), సబ్బితి సుమంగళి, సచివాలయ కన్వీనర్లు సాకా సుబ్రహ్మణ్యం, తడాల చంద్రశేఖర్, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, పైడి ఏసుబాబు, సీడ్స్ డెవలప్‌మెంట్ కమిటీ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు.



తూర్పు పాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో డీఎఫ్ఓ శ్రీనివాసరావు

ఆచంటలో త్వరలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు

పెనుగొండ: ఆచంటలో అగ్ని మాపక కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. శుక్రవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును డీఎఫ్ఓ బి.శ్రీనివాసరావు కలిసి అగ్ని మాపక కేంద్రం ఏర్పాటుపై సమీక్షించారు. ఎన్నో ఏళ్లుగా అగ్ని మాపక కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు పాలకొల్లు, తణుకు ప్రాంతాల నుంచి అగ్ని మాపక వాహనాలు వచ్చేటప్పటికే నష్టం జరుగుతుందన్నారు. దీని నివారణకు అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలో సహకార ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తూర్పపాలెంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు నియోజకవర్గ సహకార ఉద్యోగులు వినతి పత్రం సమర్పించారు. జీఓ. 36, జీవో 90లను అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సీఎం జగన్ దృష్టికి సమస్యలు తీసకు వెళ్లి పరిష్కరించాలని కోరారు.

ఆచంటలో అభివృద్ధి పనులు పరిశీలన

ఆచంట పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు శుక్రవారం పరిశీలించారు. రావిగుంట, బాలం వారి పాలెంలో రూ.12 లక్షలతో రహదారి నిర్మాణాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజనీ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

పెనుమంట్ర: అభివృద్ధికి సభ్యులు సహకరించాలని సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అన్నారు. పెనుమంట్ర గ్రామపంచాయతీ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలను సభ్యులు ఆమోదించారు.